క్లుప్తంగా

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్‌రావుమాదిగ

షాబాద్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి క్యాసారం శంకర్‌రావు మాదిగ, మండల అధ్యక్షుడు అక్కమొళ్ల జంగయ్యమాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు ముక్కు విశ్వంమాదిగతో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఊరూరా జెండా ఆవిష్కరణలు చేయాలని కార్యకర్తలకు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలన్నారు. ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాల సుదీర్ఘపోరాటంలో అరవీరుల త్యాగం వృథా కాలేదన్నారు. మందకృష్ణ మాదిగ పోరాటంతోనే రిజర్వేషన్ సాధించుకున్నామన్నారురు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు వేసి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చరు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ముక్కు విశ్వంమాదిగ, మండల అధికార ప్రతినిధి మల్కి ప్రవీణ్, తాళ్లపల్లి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అక్కమొళ్ల ఆంజనేయులు, నాయకులు రాజ్‌కమాల్, శ్రీనివాస్, సతీష్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



బాధితులకు అందజేస్తున్న సతీష్, భీమ్‌భరత్

మొయినాబాద్‌రూరల్: సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి వరంలా మారిందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్‌భరత్ అన్నారు. శనివారం హియాయత్‌నగర్ సమీపంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 55 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.15.50 లక్షల చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మానయ్య, భిక్షపతి, రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళి

షాబాద్: మండల పరిధిలోని చందనవెల్లి మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి సోదరుడు కొలన్ రామకృష్ణారెడ్డి కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ కృష్ణగౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఎం.ప్రభాకర్‌ముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, శివ, ప్రభాకర్, నర్సింలు, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

కొందుర్గు: మండలంలోని శ్రీరంగాపూర్ చిన్న ఎల్కిచర్ల రోడ్డుకు శనివారం తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, సయ్యద్ సాదిక్, మల్లేశ్‌గౌడ్, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడికి సన్మానం



ఒగ్గు కిషోర్‌ను సన్మానిస్తున్న నాయకులు

షాద్‌నగర్: దస్తావేజు లేఖరుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఒగ్గు కిషోర్‌ను శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, నాయకులు కొందూటి నరేందర్, నట్‌రాజన్, వెంకట్‌రాంరెడ్డి, ఉమాదేవి, జూపల్లి శంకర్, నక్క వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యయోగం



చేవెళ్ల: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



కొత్తూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా ఆసనాలు వేస్తున్న విద్యార్థులు



కేశంపేట ప్రభుత్వ పాఠశాలలో..



షాద్‌నగర్: యోగా చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



షాద్‌నగర్‌రూరల్: గురుకుల పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థినులు



షాద్‌నగర్‌రూరల్: యోగా సాధన చేస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది



షాద్‌నగర్: యోగా డే ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



చేవెళ్ల: ఆదర్శ పాఠశాల, కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

ఉరుకుల పరుగుల జీవితంలో నిత్యం యోగా సాధన చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, మైదానాల్లో యోగా నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసనాలు వేశారు. యోగా సర్వ రోగాలకు నివారిణిగా పని చేస్తుందని, ప్రతి రోజు తప్పనిసరిగా సాధన చేయాలని నిపుణులు సూచించారు.



మొయినాబాద్: యోగా ఆసనాలు వేస్తున్న నాయకులు, యువకులు



షాబాద్: పోతుగల్ ఉన్నత పాఠశాలలో..



మొయినాబాద్: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



మొయినాబాద్‌రూరల్: కనకమామిడి జిల్లా పరిషత్ పాఠశాలలో..



కొందుర్గులో యోగా చేస్తున్న కుంగ్‌ఫూ విద్యార్థులు



శంకర్‌పల్లి: యోగా ఆసనాలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, నాయకులు



షాబాద్: కుర్వగూడలో యోగాసనాలు వేస్తున్న బీజేపీ నాయకులు

దాతల సహకారం మరువలేనిది

ప్రత్యేకాధికారి కృష్ణయ్య



గ్రామస్తులకు బోర్‌మోటార్ అందిస్తున్న దాతలు

చేవెళ్ల: మంచి నీటి సమస్య తీర్చేందుకు దాతలు చేసిన సహకారం మరువలేనిదని అంతారం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని అంతారంలో శనివారం మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి లక్ష రూపాయల సొంత ఖర్చులతో బోర్‌మోటార్‌ను ప్రత్యేకాధికారి సమక్షంలో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న బోరుబావిలలో ఉన్న నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు బోరుమోటార్ బిగిస్తే బాగుంటుందని గుర్తించి దాతల సహకారం కోరామన్నారు. అడగగానే దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలు, ప్రత్యేకాధికారిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మిర్జాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, సీనియర్ నాయకులు వెంకటేశ్‌బాబు, సీహెచ్ సుధాకర్, సత్యనారాయణ, పాషా, అనంతయ్య, తరుణ్, ప్రవీణ్, మానిక్యం, నాగేశ్, మణికంఠ, వీరాజంనేయులు, సిరాజ్, హరి, అనిల్, రామస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి

షాద్‌నగర్‌రూరల్: పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి స్వాతిరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం యోగాసనాలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వృత్తిలో భాగంగా న్యాయవాదులకు మానసిక ఒత్తిడి ఉంటుందని, ప్రతి రోజు యోగా సాధనచేస్తే మానసిక ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయవాదులు, సిబ్బంది

మొక్కలతోనే మానవ మనుగడ

ఎంపీడీఓ అపర్ణ

షాబాద్: పచ్చని చెట్లే ప్రకృతిని సమతూల్యంగా ఉంచుతూ ప్రాణకోటికి జీవనాధారంగా ఉంటాయని ఎంపీడీఓ అపర్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతుగల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవాలంటే అడవుల శాతం పెరగాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటాలన్నారు. గ్రామాలకు కేటాయించిన లక్ష్యం మేరకు ఒక ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటుతూ ముందుకు సాగాలని సూచించారు. నాటిన మొక్కలకు ప్రభుత్వం పారితోషకంగా రూ.5 ఇస్తుందని తెలిపారు. గ్రామాల్లో గల ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనం వెల్లివిరిసేలా చేస్తామన్నారు. మొక్కలు నాటే కార్యక్రమమే బావితరాలకు బంగారు బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ అపర్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్



షాద్‌నగర్: న్యూసిటీకాలనీలో విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, నాయకులు



కేశంపేట: మండల కేంద్రంలో..

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా రాష్ట్ర ప్రజల గుండెల్లో ఆయన సుస్థిరమైన స్థానం సంపాదించాడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



షాద్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు



మొయినాబాద్: నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు



మొయినాబాద్‌రూరల్: మండల కేంద్రంలో..



కొందుర్గు: మండల కేంద్రంలో..

పేద విద్యార్థులకు సాయం చేయాలి

వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ సూర్యగణేశ్

శంకర్‌పల్లి: అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని హైదరాబాద్‌కు చెందిన వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ సూర్యగణేశ్ అన్నారు. ఫౌండేషన్ 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఏకకత్వం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ, 8 మంది పేద విద్యార్థినులకు సైకిళ్లు, శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు చేసిన నృత్యాలు, నాటికలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. తమ సంస్థ గత 17 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సాయం చేస్తుందని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి అక్బర్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో సంస్థ ప్రతినిధులు